www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 14 జనవరి 2023

5

తూర్పుగోదావరి





అన్నదాతకు విరుల వందనం

సంక్రాంతి వేళ నర్సరీ రైతులు అన్నదాతకు విరులతో వందనం తెలిపారు. మండలంలోని కడియపులంకలోని శ్రీ సత్యదేవ(పుల్లా చిన సత్యనారాయణ) నర్సరీలో అన్నదాతను మొక్కలతో ఇలా ఆవిష్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పర్యాటకులను ఇది విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ఆకృతి వద్ద పలువురు సెల్ఫీలు తీసుకుని షేర్ చేసుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

:: ప్రజాశక్తి - కడియం ::

పందేలకు సై

జిల్లా వ్యాప్తంగా సిద్ధమవుతున్న బరులు
పోలీసుల ఆదేశాలు బేఖాతర్
జూదరులకు అండగా రాజకీయ నాయకులు
ఇప్పటికే పలుచోట్ల ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

జూదరులు కోడి పందేలకు సై అంటున్నారు. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా, అవగాహనా సదస్సులు నిర్వహించినా ఫలితం కనిపించలేదు. ఎప్పటిలానే ఈ ఏడూ పోలీసుల చర్యలకు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. సంప్రదాయం పేరుతో అధికార పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఆధ్వర్యంలో బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పోలీసులు బరులను ధ్వంసం చేయడంతో పాటు అక్కడక్కడా కొందరిని అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికీ జూదరులు బెదరడం లేదు. మరోచోట పందేలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఊళ్లకు దూరంగా పొలాల్లోనో, గుట్టల్లోనో నిశ్శబ్దంగా కత్తులు కట్టుకున్న కోళ్ళు తలపడుతూనే ఉన్నాయి. మరోవైపు పోలీసు అధికారులు సైతం అంతే వేగంగా బరులు చెదరగొట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే నేడు, రేపు ఎంత మేరకు కట్టడి చేస్తారో వేచి చూడాల్సి ఉంది.



ఉండ్రాజవరం మండలంలో బరికి సిద్ధం చేసిన చేనులో కొంత భాగం

ఉండ్రాజవరం మండల కేంద్రంలో ఇప్పటికే బరులు సిద్ధం అయ్యాయి. తాళ్లపూడి మండలంలోని 6 గ్రామాల్లో 9 ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది ఆ ప్రాంతంలో మరో 10 బరులు అదనంగా ఏర్పాటు కానున్నట్లు సమాచారం. చాగల్లు మండలంలో మీనా నగరం, చిక్కాల, ఉన్నగట్ల, బ్రాహ్మణగూడెం, మార్కొండపాడు, చంద్రవరం గ్రామ శివార్లలో బరులు ఏర్పాట్లు చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. కొవ్వూరు మండలంలో కొవ్వూరు, పంగిడి, కుమరదేవం, దొమ్మేరు గ్రామాల్లో, నిడదవోలులో బరులు సిద్ధం అయ్యాయి. నిడదవోలులో సింగవరం గ్రామంలో బరిని ట్రాక్టర్లతో దున్నేశారు. గత ఏడాది నిర్వహించిన ప్రాంతాల్లో పోలీసులు పహారా పెంచారు. దీంతో అక్కడ బరులను మార్చే యోచనలో నిర్వాహకులు ఉన్నారు. పెరవలిలో పెరవలి, కండవల్లి, అర్థవరంలలో బరులు సిద్ధమవుతున్నాయి. గోకవరం మండలం కృష్ణుని పాలెంలో ఏర్పాటు చేసిన బరిని పోలీసులు ధ్వంసం చేశారు. అయితే మళ్లీ అదే ప్రాంతంలో మరో చోట, గోకవరం, మల్లవరం రెండు ప్రాంతాల్లో బరులకు సన్నాహకాలు చేసినట్టు వార్తలు వస్తున్నాయి. సీతానగరం మండలంలో పెద కొండేపడి, ఉండేశ్వరపురం, నాగంపల్లి పంచాయతీ పరిధిలోనూ, పురుషోత్తపట్నం బరులు గీసేందుకు పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు. కోరుకొండలో కాపవరం, కోటి, మునగాల, గాదరాడ, నర్సాపురం, జంబుపట్నం, బూరుగు పూడిలలో రాత్రికి రాత్రే బరులను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవు తున్నారు. రాజానగరం మండలంలో రాజానగరం, పుణ్యక్షేత్రం, దివాన్ చెరువు, కొంతమూరు, కోలమూరు బరులు సిద్ధమవుతున్నాయి. అదే విధంగా వేమగిరి, పేరవరం, బొబ్బర్లంక ప్రాంతాల్లో బరులు సిద్ధమవుతున్నాయి.

జూదరులకు అండగా వైసిపి, టిడిపి

అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపిలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలంతా కోడి పందేల నిర్వహణకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో గత వారంలో రెండు సార్లు అనధికారికంగా కోడిపందేలు జరిగాయి. పోలీసులు రావటంతో పారిపోయారు. కడియం మండలం బుర్రిలంకలోనూ నిర్వహించేందుకు ప్రాంతాలైన మడికి, దొప్పెర్ల, నర్సిపూడి, ఏడిద, ఏడిద సీతానగరంలలో నిర్వహించాలని ఇరు పార్టీల పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఏటా పండగ మూడు రోజులూ కోడిపందేలు, పేకాట జోరుగా జరుగుతుంటాయి. జిల్లాలో అక్షరాలా రూ. కోట్లు చేతులు మారుతాయనే ప్రచారమూ ఉంది. ఈ నేపధ్యంలో పోలీసులు మైక్ ద్వారా ప్రచారం చేసి కోడి పందేలకు అనుమతులు లేవని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. కొన్ని చోట్ల పహారా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో కోడిపందేల నిర్వహణపై ప్రచారం లేకుండా జనావాసాలకు దూరంగా నిర్వహిస్తున్నందున కేవలం వీటిపై ఆసక్తి ఉండి పందేలు కాసే వారు మాత్రమే పాల్గొనేలా చక్రం తిప్పుతున్నారు.



ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉద్యోగోన్నతి సౌకర్యాలన్నీ కల్పించాలి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉద్యోగోన్నతి సౌకర్యాలన్నీ కల్పించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం కౌన్సిలింగ్ సెంటర్ వద్ద ధర్నాకు దిగారు. ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ సాయిశ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల ఉద్యోగోన్నతులకు సమ్మతిని తెలియజేసిన ఉపాధ్యాయులకు కోర్టు కేసుల కారణం చూపుతూ రు.2500 అలనెన్సు ఇస్తూ విడుదల చేసిన మెమో నెం.1954884ను రద్దు చేయాలన్నారు. ఉద్యోగోన్నతులకు సంబంధించిన ఉపాధ్యాయులందరికీ తగు న్యాయం చేయాలన్నారు. ఉద్యోగోన్నతి సౌకర్యాలన్నీ వారికి తక్షణం కల్పించాలన్నారు. అలవెన్స్ బెస్ట్ ప్రమోషన్ అంటూ కొత్త భాష్యం చెప్పడం, హడావుడి మెమోలను విడుదల చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా ఫ్యాప్టో చైర్మెన్‌లు నాగిరెడ్డి శివప్రసాద్, తోటకూర చక్రవర్తి, జయకర్, సెక్రటరీ జనరల్స్, ఫ్యాప్టో కార్యనిర్వాహక వర్గ సభ్యులు, ఎస్‌టియు, యుటిఎఫ్, ఎపిటిఇ, బిటిఎ, డిఐఎఫ్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

ఘనంగా ఆర్యాపురం బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

సువర్ణ సరిపిల్ల గోల్డ్ లోన్ స్కీమ్ ప్రారంభం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఆర్యాపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ హెడ్ ఆఫీస్ ఆవరణలోని వ్యవస్థాపకుడు సరిపిల్ల విశ్వేశ్వరప్రసాదరావు విగ్రహానికి బ్యాంక్ చైర్ పర్సన్ గిరజాల రామకృష్ణతులసి, పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనపేరున సువర్ణ సరిపెల్ల గోల్డ్ లోన్ స్కీమ్‌ను ప్రారంభించారు. ఏప్రిల్ 27వ తేదీ వరకు 105 రోజులు పాటు ఈ స్కీము అమల్లో ఉంటుందని చైర్ పర్సన్ తెలిపారు. గ్రాము రేటుకి రూ.3,600 చొప్పున రుణం అందజేస్తామన్నారు. అదేవిధంగా క్యాష్ డిపాజిట్ మిషన్ ప్రారంభించారు. ఇల్లు కట్టుకోవడానికి అతి తక్కువ వడ్డీగా తొమ్మిది శాతం అంటే 75 పైసల వడ్డీకి రుణం అందజేస్తున్నట్లు ఆమె చెప్పారు. బ్యాంక్ ఖాతాదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు ఫోన్ పే, గూగుల్ పే, క్యూఆర్ కోడ్ వంటివి అందు బాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. బ్యాంకు సెక్రటరీ కె.స్వరాజ్యలక్ష్మి, బ్యాంకు డైరెక్టర్లు మజ్జి నూకరత్నం, మార్గాని సురేష్, నక్కెళ్ళ బాబూరావు, పెంకె సురేష్ కుమార్, యర్రా ప్రసాదరావు, పతివాడ రమేష్ బాబు, రాయుడు గణేష్, వీణమ్ వెంకటేశ్వరరావు(బిల్డర్ చిన్న) గొర్రిపాటి లీలా గంగాధరరావు, వెంట్రపాటి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకువ వ్యవస్థాపకునికి నివాళులర్పిస్తున్న చైర్పన్ రామకృష్ణతులసి తదితరులు



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న వైస్ సర్పంచ్ వెంకట సతీష్

డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి – దేవరపల్లి

మండలంలోని త్యాజంపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఆటల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఉప ససర్పంచ్ కుసులూరి వెంకటసతీష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లడుతూ యువత జూదాలవైపు మళ్లకుండా ఉండేందుకు ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జూదాల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. యువత పెడదోవ పట్టకుండా మంచిని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. పిఇటి అచ్చిబాబు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు సిరిగినీడి రమేష్‌బాబు, బల్ల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మొదటిరోజు ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు 15న జరిగే సభలో బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

జిఒ1 ప్రతుల దహనం

ప్రజాశక్తి – నిడదవోలు

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1 ప్రతులను స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ నాయకులు కుందుల వీరవెంకటసత్యనారాయణ మాట్లాడారు. జిఒ 1ను వెంటనే రద్దు చేయాలన్నారు. సైకో పాలన పోవాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకలపూడి వెంకటరత్నం, భోగిరెడ్డి రామకృష్ణ, గుడ్ల బుజ్జి, మాజీ వైస్ చైర్మన్ పేరూరు సాయిబాబా, మద్దుకూరి రాధా కారింగి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక... సంక్రాంతి

ప్రజాశక్తి – యంత్రాంగం

సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుందని ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా అన్నారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ క్రికెట్ స్టేడియంలో టికె.విశ్వేశ్వరరెడ్డి నేతత్వంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ఎంఎల్‌ఎ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఆవరణలో రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసు వేషధారణలు, అశ్వాల విన్యాసాలు, గంగిరెద్దుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా



యడ్ల బండిని నడుపుతున్న ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా



తాళ్లపూడి వేగేశ్వరంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు

ఎంఎల్‌ఎ రాజా ఎడ్ల బండి నడిపి, గుర్రపు స్వారీ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం వేగేశ్వరంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంల సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్మిరెడ్డి పరుశురామారావు మాట్లాడారు. ఎప్పుడూ పని ఒత్తిడిలో ఉండే సచివాలయం సిబ్బందికి ఉపశమనం కలిగేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిఎస్‌సి.శ్రీనివాస్, వైసిపి నాయకులు శీర్ల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి – దేవరపల్లి

దేవరపల్లి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దేవరపల్లిలోని బిహెచ్‌ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్, విఎల్ఎం జూనియర్ కాలేజీలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని కళాశాలల చైర్మన్ మేరీ కమల అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపల్ బోయపాటి రామలక్ష్మి హాజరై మాట్లాడారు. జిల్లాలోని కాలేజీలు, హై స్కూల్స్‌లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి మహోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. మండల మానవతా చైర్మన్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కళాశాలల



రామలక్ష్మిని సత్కరిస్తున్న మానవతా సిబ్బంది

చైర్మన్ మేరీ కమల మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మానవతా సంయుక్త కార్యదర్శి బోయపాటి రామలక్ష్మిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మండల మానవత వైస్ చైర్మన్ పప్పు వెంకటరామారావు, ఉండవల్లి కృష్ణారావు, ఆచంట సుభాష్‌చంద్రబోస్ రాంబాబు పాల్గొన్నారు

చాగల్లులో 'పశు విజ్ఞాన బడి'

ప్రజాశక్తి – చాగల్లు

చాగ్లలు గ్రామంలో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాడి రైతులకు పశు విజ్ఞాన బడి నిర్వంహించామని పశువైద్యులు యు.ముఖేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో కోడి పందేల నిర్వహణ నేరమన్నారు. అనంతరం పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. పాడి రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాడి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు కె.విజయలక్ష్మి, ఆర్.మధులిక, రైతులు, పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

గోకవరం : మండలంలోని గాజులపాలెం పంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు సంక్రాంతిని పురస్కరించుకొని నూతన దుస్తులను సర్పంచ్ కమ్మిల ఆచ్చిబాబు, కార్యదర్శి గరిరాజు చేతుల మీదుగా అందించారు. అలాగే జీతాలు, స్వీట్ బాక్సులు అందించారు. అచ్చిబాబు మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు సంక్రాంతికి ప్రతి సంవత్సరం నూతన దుస్తులు అందించడం సంప్రదాయంగా వస్తుందన్నారు. గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగు జాన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి – నిడదవోలు

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగు జాన్‌ను యూనియన్ సభ్యులకు శుక్రవారం సత్కరించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఎబిఎస్ టౌన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాన్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.రాజాలాల్, రాఘవేంద్రరావు, పి.రాజేంద్రప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యు.వినోద్, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు

సంప్రదాయ క్రీడలు నిర్వహించాలి

ప్రజాశక్తి – నిడదవోలు

సంక్రాంతికి సంప్రదాయ క్రీడలు నిర్వహించాలని ఎస్ఐ పి.నాగరాజు అన్నారు. సింగవరంలో శుక్రవారం జూదాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగవరం సచివాలయం సిబ్బంది రవి, విజయలక్ష్మి, మహిళా పోలీస్ గంట శిరీష, పోలీసులు పాల్గొన్నారు.

చిన్నారులపై తేనెటీగల దాడి

ప్రజాశక్తి – నిడదవోలు

మండలంలోని సింగవరంలో సంక్రాంతి ఆటల పోటీలకు వెళ్తున్న చిన్నారులపై తేనెటీగల దాడి చేశాయి. అటుగా వెళుతున్న నిడదవోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వరరావు ఇది గమనించి చిన్నారులను కాపాడారు. వెంటనే తన వాహనంలోనే చిన్నారులను నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారులతో పాటు సిఐ, మరో వ్యక్తి తేనెటీగలబారిన పడ్డారు. నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదిబాబు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి–కడియం

సంక్రాంతి పండుగకు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు సొంతూరుకు వస్తారని అందువల్ల పల్లెలన్నీ పరిశుభ్రంగా ఉండాలని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో–ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సూచించారు. మండలంలోని వేమగిరి పంచాయతీలో పని చేస్తున్న 52 మంది పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి పంచాయతీ ద్వారా సమకూర్చిన దుస్తులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంలో పారిశుధ్య కార్మికుల కషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఒ కె.రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి కె.రాజశేఖర్, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

సంక్రాంతి పేరుతో జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కె.రామారావు హెచ్చరించారు. ఈ మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలుచట్ల హెచ్చరికల ఫ్లెకీలను ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు. ఇప్పటివరకు 121 మందిపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలన్నారు.

కార్టూ'నిజం'





విజేతలకు ట్రోఫీ అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

క్రికెట్ టోర్నీ విజేత రాజమహేంద్రవరం

ప్రజాశక్తి – గోపాలపురం

మండలంలోని వేళ్లచింతలగూడెంలో ఆర్అండ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా రాజమహేంద్రవరానికి చెందిన పేంథర్స్ జట్టు నిలిచింది. ఈ టోర్నీలో జిల్లా నుంచి 32 జట్లు పోటీపడ్డాయి. శుక్రవారం ఫైనల్స్ పోటీలు రాజమహేంద్రవరానికి చెందిన పేంథర్స్, దేవరపల్లికి చెందిన ఫ్లయింగ్ ఎలివెన్ జట్టు పోటీ పడ్డాయి. హోరాహోరీగా సాగిన ఈ మాచ్‌లో పేంథర్స్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. పేంథర్స్ జట్టుకు రూ.1.50 లక్షల నగదు బహుమతి, రన్నర్స్ ఫ్లయింగ్ ఎలివెన్ జట్టుకు రూ. 75వేలు, మూడో స్థానంలో నిలిచిన జంగారెడ్డి గూడేనికి చెందిన ఫ్రెండ్స్ లెవన్ జట్టుకు రూ.30వేల నగదు బహుమతులు గెలుచుకున్నారు. ఫ్రెండ్స్ లెవెన్ జుట్టుకు చెందిన భరత్‌కుమార్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా, పేంథర్స్ టీమ్‌కు చెందిన అహ్మద్ ఆస్కారి బెస్ట్ బౌలర్‌గా, ఫ్రెండ్స్ లెవన్‌కు చెందిన భరత్‌కుమార్‌రెడ్డి బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచారు. విజేతలకు 15న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

చిన్నారికి వైద్యానికి మానవతా సాయం

ప్రజాశక్తి–తాళ్లపూడి

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ విశాఖపట్నంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లపూడికి చెందిన చిన్నారి గంటా మురళీకృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం మండల మానవతా శాఖ ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించింది. మానవతా సంస్థ రూ.10వేలు, సంస్థ గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు రూ.5వేలు, సంస్థ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు వివిధ మాధ్యమాల ద్వారా సేకరించిన మరో రూ.55వేలు మొత్తం రూ.70 వేల ఆర్థిక సాయాన్ని బాలుని కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులు మాట్లాడుతూ విద్య, వైద్య, ఖర్చుల కోసం ఆర్థిక సాయాన్ని అందించేందుకు మానవతా సేవా సంస్థ అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ బాలునికి ఇంకా ఎవరైనా ఆర్థిక సాయం అందించాలనుకుంటే గురుగుబెల్లి తిరుపతిరావు 9490351346 నెంబర్‌కు ఫోన్‌పే చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు, రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, పూర్వపు అధ్యక్షుడు అప్పన చంద్రధరగుప్త, ఈసీ మెంబర్ సనపల రాజశేఖర్ పాల్గొన్నారు.

బిషప్ థామస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

దహించు అగ్ని మినిస్ట్రీస్ పేరిట బిషప్ థామస్ చేస్తున్న సేవలు అభినందనీయమని హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్, రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం కాతేరులో నూతన చర్చి నిర్మాణం, అనాథలు, వితంతువుల కోసం నిర్మించే నూతన భవనాల సముదాయం కోసం భవన నిర్మాణాలకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడారు. థామస్ సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తారన్నారు. కరోనా విపత్కర సమయంలో కూడా పేదలు ఆదుకోవడానికి ఆయన ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహించారన్నారు. చర్చి సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పోడియం వద్ద బైఠాయించిన ఎంపిటిసి గ్రూపు

వైసిపిలో మరోసారి తెరకెక్కిన విభేదాలు

- రసాభాసగా ఏలేశ్వరం మండల సమావేశం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల సర్వసభ్య సమావేశం వైసిపి గ్రూపు విభేదాలతో రసాభాసగా మారి మరోమారు తెరకెక్కింది. ఎంపిటిసి గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఎంపిటిసిలు బైఠాయించి నిరసన తెలిపారు. ఎంపిపి, ఎంఎల్ఎ గ్రూపుల ఎంపిటిసిల మధ్య వాగ్వాదంతో సమావేశం మొదలైంది. సోషల్ మీడియాలో ఎంపిటిసిలను సర్పంచులు కుక్కలతో పోల్చారని ఆరోపిస్తూ ఎంపిటిసిలు, సర్పంచులు ప్లకార్డులను చేపట్టి నినాదాలు చేశారు. ఎంపిపి మాట్లాడుతూ తన ప్రమేయం లేకుండా జరిగిన దని ఎంత చెప్పినా వినకుండా ఎంపిడిఒ కార్యాలయం నుండి ఊరేగింపుగా బాలాజీ చౌక్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ఎంఎల్ఎ గ్రూపు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపిపిలు చిక్కాల రాజ్యలక్ష్మి, లోవరాజు ఎంపిటిసిలు ఇజనగిరి ప్రసాద్, సర్పంచులు బీసెట్టి అప్పలరాజు, కునపురెడ్డి వెంకటేశ్వరరావు, బుద్ధ సూర్యప్రకాశరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు మహిళ ఎంపిటిసిలు, సర్పంచులు ఉన్నారు.

నుకాలమ్మ ఆలయం స్వాధీనం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక స్టేషన్ సెంటర్లో ఉన్న నూకాలమ్మ ఆలయాన్ని శుక్రవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం వరకు నూకాలమ్మ ఆలయం శిథిలావస్థలో ఉండేది. దాంతో పట్టణ ప్రముఖులు, పరిసర ప్రాంతాల రైతులు అప్పటి దేవదాయ శాఖ మంత్రి వంతం పద్మనాభం ఆధ్వర్యంలో నూకాలమ్మ ఆలయాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, పట్టణ ప్రజల సహకారంతో నూతన ఆలయం నిర్మాణం చేశారు. అప్పట్లో ఆలయ సమీపంలో ఉన్న పెట్రోలు బంకు స్థలంపై వివాదం ఏర్పడటంతో బంకు నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు దేవాలయానికి అనుకూలంగా వచ్చింది. నూకాలమ్మ ఆలయాన్ని దేవదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని రెండేళ్ల క్రితమే ఉత్తర్వులు కూడా వచ్చాయి. అయితే ఇప్పటి వరకు ఆలయాన్ని స్వాధీనం చేసుకోక పోవడంతో శుక్రవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు ఆధ్వర్యంలో ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆలయానికి ఉన్న పాత పెట్రోలు బంకు స్థలాన్ని ఆలయానికి చెందిన షాపింగ్ కాంప్లెక్సు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఫణి కుమార్, ఈఓ జగన్నాధశ్రీనివాసు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి విరాళంగా చెక్కు అందజేస్తున్న దాత వెంకటరాజు

నిత్యాన్నదానానికి రూ. 5.11 లక్షల విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ ప్రముఖులు కర్రి సత్య నారాయణ కుమారుడు కర్రి వెంకటరాజు కుటుంబం సామర్లకోట కుమార రామ భీమేశ్వర ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి రూ.5,11,116 లు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని శుక్రవారం పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావుకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబాన్ని ఎంఎల్ఎ చినరాజప్ప, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావులు అభినందించారు. కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, తాతపూడి కష్ణవంశీ, పడాల వీరబాబు, ఆలయ పండితులు, బిక్కిన సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాల్లో ప్రగతి చూపాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో తహశీల్దార్లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ లతో ఆర్‌డిఒ బివి రమణ శుక్రవారం సమావేశం నిర్వహిం చారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షకు సంబంధించి రీసర్వే పూర్త యిన గ్రామాలలో భూ హక్కు పత్రాల పంపిణీ వేగవంతం చేయాల న్నారు. ముఖ్యంగా కాకినాడ నుండి రాజానగరం వరకు నిర్మించి తలపెట్టిన భారత మాల జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, రెవెన్యూ ధ్రువపత్రాలు సకాలంలో మంజూరు చేయాలని, పండగల నేపథ్యంలో ఏ విధమైన కోడిపందేలు, జూద క్రీడలు జరగకుండా పోలీసు వారితో సమ న్వయం చేసుకోవాలన్నారు. కొత్త సినిమాలు విడుదల నేపథ్యంలో టికెట్లకు సంబంధించి ఏ విధమైన బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా థియేటర్లపై ప్రత్యేక నిఘా పెట్టి సినిమా థియేటర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎఒ వరహాలయ్య. తహశీల్దార్లు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ లు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రపురం



ల్యాబ్ ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

రామచంద్రపురం పట్టణంలో గల ఏరియా ఆస్పత్రిలో ఆధునిక ల్యాబ్‌ను, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్ ను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. సామాన్యులు అందరికీ ఉపయోగపడే విధంగా అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారని అన్నారు. రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో ఆధునిక ల్యాబ్ వల్ల అనేక పరీక్షలు ఇక్కడ నిర్వహించే అవకాశం ఉందన్నారు. సామాన్యులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బి.వీరభద్రుడు, వైద్యులు ప్రవీణ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, ఏరియా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రవీణ్ పుట్టినరోజు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్



శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ఆంధ్రసేవా రత్న, ఉపాధ్యాయ జెఎసి రాష్ట్ర నాయకులు కరాటం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రెడ్డిపల్లి, అమలాపురం, ఉప్పలగుప్తం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల వద్ధులు, వికలాంగులకు, పేదలకు నగదు సాయం, దుస్తులు, పండ్లు, అందించారు. పలువురు ప్రముఖులు ప్రవీణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేకులు కట్ చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహ రావు, ప్రిన్సిపల్ కరాటం మనోహర్, జెఎసి .కన్వీనర్ బండారు రామ్మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తంటికొండ శివారు పేకాట ఆడుతున్న ఆరుగునికి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు గోకవరం ఎస్ఐ శివ నాగబాబు, సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12,720 నగదు, పేకలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

'వందే భారత్'కు అనువుగా ట్రాక్



రైలు ట్రాకు మరమ్మతుల పనులు పర్యవేక్షిస్తున్న స్టేషన్ మాస్టర్ రమేష్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభంకానున్న సికింద్రాబాద్-విశాఖపట్నంల మధ్య కొత్తగా ఏర్పాటు చేసిన వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు రాక పోకలకు దీటుగా ట్రాకు తట్టుకునే విధంగా రైల్వే ట్రాక్ల మర మ్మతులను శుక్రవారం సామర్లకోట రైల్వే స్టేషన్లో ప్రారం భించారు. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్‌కు 702 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఎనిమిదిన్నర గంటల సమయంలో సుమారు 82.58 కెఎంపిహెచ్‌గా ప్రయాణి స్తుంది. దీని ఒత్తిడి తట్టుకునే విధంగా ప్రత్యేక అధునాతన యంత్ర పరికరాలతో ట్రాకుల పరిశీలన, మరమ్మతులు చేపడుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

ఈ పనులకు గాను వందలాదిమంది రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, టెక్నికల్ ఇంజనీర్లు సిబ్బంది సామర్లకోటకు చేరుకున్నారు. ఇప్పటికే వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం చేరి తిరిగి గురువారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో విశాఖపట్నం నుంచి సామర్లకోటకు చేరుకొని విజయవాడ మీదుగా ట్రైల్ రన్ పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో సామర్లకోట రైల్వే స్టేషన్లోని ఒకటో నెంబర్ రైల్వే ట్రాక్‌లో మరమ్మతు కార్యక్రమాలు అధికారులు వేగవంతం చేశారు. అలాగే మూడో నెంబర్ ట్రాక్ను పరిశీలించి లోపా లను సరి చేయనున్నట్టు రైలు అధికారులు సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ రమేష్ సిబ్బందికి సూచనలు అందించారు.



'కోట'లో ఒక నిమిషం హాల్ట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అసలు హాల్టు లేని రైల్వే స్టేషన్‌లో కొత్తగా ప్రారంభిస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాక-సికింద్రాబాద్- విశాఖ రైలుకు మొదటి రోజు ఒక నిమిషం హాల్టును ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించనున్న ఈ రైలును 16వ తేదీ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురాను న్నారు. ఈ మేరకు రైలు నడిచే అన్ని స్టేషన్ల మధ్యలో హాల్టు లేని స్టేషన్లలో సైతం ఒక్క నిమిషం హాల్ట్ ఇమ్మని డిప్యూటీ సీఒఎం ఎన్‌కె మురళీధర్ నాయర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 16వ తేదీ సాయంత్రం 6.19 నిమిషాలకు వచ్చి ఒక్క నిమిషం ఆగి 6.20 నిమిషాలకు విశాఖవైపు వెళుతుంది. ప్రతీ ఆదివారం ఈ రైలుకు విరామం ఇచ్చారు. కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రయాణిస్తుంది. సామర్లకోటలో ఒక నిమిషం హాల్టు ఇచ్చిన విషయాన్ని సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ధ్రువీకరించారు.

ముగిసిన జాతీయస్థాయి టిటి పోటీలు



విజేతలతో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఐదు రోజులపాటు జరిగిన జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అకాడమీ చైర్మన్ వి.భాస్కరరామ్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. మరో ముఖ్య అతిథి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల యాజమానం విద్యారుథలను ప్రోత్సహిస్తూ టేబుల్ టెన్నిస్‌కు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అకాడమీ చైర్మన్ భాస్కర్ రామ్ మాట్లాడుతూ పెద్దాపురంలో జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించిన ఘనత శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్ యాజమాన్యానికి దక్కుతుందన్నారు. శ్రీ ప్రకాష్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ బాల బాలికలకు వేరువేరుగా అండర్ -14 అండర్ -19 విభాగాలుగా డబుల్స్,సింగిల్స్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. క్రీడలకు చీఫ్ రిఫరీ సూర్యారావు, అసిస్టెంట్ చీఫ్ రిఫరీ వేణుగోపాల్, సాంకేతిక బందం విశేష తోడ్పాటును అందించారన్నారు. ఈ సభలో విజేతలందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కర్ర సాము, రోప్ స్కిప్పింగ్ వంటి విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సభలో తూర్పుగోదావరి జిల్లా ఒలెంపిక్ అసోసియేషన్ సెక్రటరీ పద్మనాభం పాల్గొన్నారు.



విశాఖపట్నం జిల్లా జట్టుకు ట్రోఫీ నగదు బహుమతి అందిస్తున్న శివన్నారాయణ

వాలీబాల్ టోర్నీ విజేత విశాఖ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం పెద్ద పేటలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విశాఖపట్నం జిల్లా జట్టు విజేతగా నిలువగా, కాకినాడ జిల్లా పి. మల్లవరం జట్టు రన్నరప్ స్థానాన్ని కైవసం చేసుకుంది. మూడవ స్థానాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యానం జట్టు, నాలుగో స్థానాన్ని తూర్పుగోదావరి జిల్లా జట్లు దక్కించుకున్నాయి. పోటీల్లో విజయనగరం, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు పాల్గొన్న అన్ని జట్లకు ట్రోఫీ, నగదు బహుమతులను ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ అందజేశారు. కార్యక్రమంలో కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసింహరాజు, యువ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, దున్న శ్రీకాంత్, పిల్లి వీరనాగు, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఎడ్ల కుటుంబ రావు, సోను, పంచాయతీ వార్డు సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్ గుత్తుల మల్లేశ్వరరావు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

మిల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్ ను స్థాపించిన ఫౌండర్ మిల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శుక్రవారం సామర్లకోట లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో స్థానిక క్లబ్ భవనంలోనూ, పట్టణంలోను నిరుపేదలకు దుప్పట్లు, చీరలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు సిరివరపు సుధారాణి, కార్యదర్శి సేపేనీ సురేష్, డిస్ట్రిక్ట్ చైర్మన్ చిత్తలూరి వీర్రాజు (రాజా) జోన్స్ చిత్రం పటం వద్ద నివాళులర్పించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ నాయకులు కర్రీ ఆదినారాయణ రెడ్డి, మార్త్తాల విజయభాస్కర్ రెడ్డి, గుండు శంకర్రావు, యార్లగడ్డ పెదబాబు పాల్గొన్నారు.



సామర్లకోటలో పేదలకు దుస్తులు అందిస్తున లయన్స్ ప్రతినిధులు

పేదలకు లయన్స్ క్లబ్ దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని ఏలేశ్వరంలో పేదలకు దుప్పట్లు బట్టలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. జోన్ జీవిత విశేషాలను, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్, కందుల ప్రభాకర్, ఉడతల రమణారావు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వనమాడి

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీఓ1

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను తట్టుకోలేకే ప్రజా సంఘాలు ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జగన్ ప్రభుత్వం జీవో నెంబర్.1 తీసుకువచ్చిదని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా సమావేశంలో జీఓ1, జనవరి 18న జరగ బోయే ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 14 వ తేదీన జీవో నెంబర్ -1 కు వ్యతిరేకంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు భోగి మంటలలో జీవో నెంబర్ వన్ ప్రతులను తగలబెట్టాలని సూచించారు. జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతిని ప్రతి డివిజన్‌లో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో టిడిపి నాయకులు గదులు సాయిబాబా, ఎంఎ తాజుద్దీన్, ఖాన్, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, అమన్ జైన్, అంబటి చిన్న, చింతలపూడి రవి, దండుప్రోలు నాగబాబు, కె వి ఎస్ ఎన్ మూర్తి, మేడిశెట్టి చిన్ని కోడూరు పెద్ద, సయ్యద్ అలీ పాల్గొన్నారు.

ఉప్పంగల ఎంపిటిసి మాజీ సభ్యులు ఆదిలక్ష్మి మృతి

ప్రజాశక్తి - తాళ్ళరేవు



కాదా ఆదిలక్ష్మి (ఫైల్)

ఉప్పంగల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, వైసిపి నాయకురాలు కాదా ఆదిలక్ష్మి (71) శుక్రవారం మృతిచెందారు. ఆమెకు భర్త సూర్యారావు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు కాదా శ్రీనివాస్ ప్రస్తుతం వైసిపి ఎంపిటిసిగా సేవలం దిస్తున్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలోనే వైసిపి తరపున మండలంలోనే అత్యధిక మెజారిటీతో ఆదిలక్ష్మి గెలుపొంది రికార్డ్ సృష్టించారు. ఆమె 2014 నుంచి 2019 వరకు ఎంపిటిసి సభ్య రాలుగా సేవలందిం చారు. ఆదిలక్ష్మి మృతిపై ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ఎంపీపీ రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ, ఉప్పంగల సర్పంచ్ శాఖ శంకరుడు, వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ దవులూరి శ్రీరామ్మూర్తి, నాయకులు బిళ్ళకుర్తి కొండలరావు, దడాల సువర్ణలత సంతాపం తెలియజేశారు.

బాధిత కుటుంబాలకు బీమా సొమ్ము పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 9,11 వార్డుల పరిధిలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యు లకు ఒక్కొక్కరికి రూ లక్ష చొప్పున మంజూరైన బీమా సొమ్మును శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంటకోట సత్తిబాబు, బలుసు భీమరాజు, ఆరేళ్ల వీర రాఘవ, కొట్టి పవన్ కుమార్, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

పెద్దాపురం ఎస్ఐగా సురేష్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఐగా వెలుగుల సురేష్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. కాకినాడ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై పెద్దాపురం ఎస్ఐగా వచ్చారు. ఇప్పుడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్ గతంలో సంవత్సరం పాటు పెద్దాపురం ఎస్ఐగా పనిచేశారు.

విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలను మన-బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అసౌకర్యము లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ హాలులో విద్యాశాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ కు చెందిన ఎపిఎంలతో సమావేశం నిర్వహించి బాల్యవివాహాలు నిరోధం, బడి బయట పిల్లలు లేకుండా చర్యలు ఇత్యాది అంశా లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మన-బడి నాడు-నేడు రెండో దశ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ఎంఇఒలు పర్యవే క్షించాలని ఆదేశించారు. బాల్య వివాహాలను ఎపిఎం, ఐసిడిఎస్ సిబ్బంది సహకారంతో నిరోధానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిల్లలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం, వయసు పెరగడంతో బడిమానివేయడం, తల్లిదండ్రులు తమతో పాటు పిల్లలను పనులకు తీసుకువెళ్లడం వంటి వివరాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించే విధంగా విద్యాబోధన అనేది పటిష్టంగా ఉండాలన్నారు. నవోదయ ప్రిన్సిపల్ రామిరెడ్డి మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతికి ప్రవేశాలు కల్పిస్తారన్నారు. ఈ నెల 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఎంఇఒలు తమ తమ పాఠశాలలో ఐదో తరగతి విద్యను అభ్యసించుచున్న వారి ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని కోరారు. విద్యార్థు లలో నవోదయ పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వి.శివ శంకర్ ప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్‌వి.రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో రాత్రి వేళల్లో అల్లరి మూకల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు, వ్యాపా రులు కోరుతున్నారు. కాకతీయ కల్యాణ మండపం వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించేశారన్నారు. అలాగే గురువారం రాత్రి బస్టాండ్ ఎదురుగా హోటల్ వద్ద ఉన్న గ్యాస్ పొయ్యిని ధ్వంసం చేశారన్నారు. పోలీసులు స్పందించి పెట్రోలింగ్ పెంచాలని, అల్లరి మూకలను కట్టడి చేయాలన్నారు.

'ఎంఎల్ఎ మాట్లాడినవన్నీ అసత్యాలే'

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో బంగారం గుడి వద్ద సిసి రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గి రెడ్డి స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సభలో మాట్లాడినవన్నీ అసత్యాలేనని టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. టిడిపి నాయకులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ల పాటు కనీసం మరమ్మతులు చేయకుండా రోడ్డును దుస్థితి పాలు చేసిన వైసిపి నేత ఇప్పుడు నీతులు చెబుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తపేట



ల్యాబ్ ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

సంక్షేమం, అభివృద్ధి వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.కొత్తపేటలో పాత రామాలయం నుంచి కాపు కళ్యాణ మండపం వరకు 450 మీటర్ల మేర రూ.కోటీ నలభై లక్షలతో నిర్మించిన ఆర్‌అండ్‌బి రోడ్డు, డ్రైన్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సంధర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో చేయలేకపోయిన కొత్తపేట బంగారమ్మ గుడి ఆర్ అండ్ బి రోడ్డును సిసి రోడ్డుగా నిర్మించి దానికి రెండు వైపులా డ్రైన్ నిర్మాణం సిఎం జగన్ పాలనలో సాధ్యమైందన్నారు. సంవత్సరం క్రితం సంక్రాంతి కానుకగా రావులపాలెం నుండి పలివెల వంతెన వరకు సుమారు 10 కి.మీ రోడ్డును రూ.8 కోట్ల 30 లక్షలతో నిర్మించి 2022 సంక్రాంతి కానుకగా అందించామన్నారు, వైసిపి ప్రభుత్వ హయాంలో కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కువ రోడ్లు నిర్మించామన్నారు.